## చట్టం సాహితీ లోకం

95814 19999

### తెలుగు సాహితికి తిలకం



(ముత్యాలసరాలు)

1.
మనకు అమృతం కురిసిన రాత్రి
ఒక్కటి చాలు తిలక్ కావ్యమ్
ఆంధ్ర ఆంగ్లాలందు బుధుడన
కేంద్ర సాహితి బహుమతందెను

2.
సున్నితత్వం సునిశిత రచన
పద్య, వచనపు కవితలందున
నాటకాలును, కథలు, లేఖల
సమాజంలో చెడును చూపును

3.
ఐదు పదులే నిండ కుండనె
అమరుడయ్యెను మహాకవి యే
ఇంక ఉండిన తెలుగు కవితే
తేజ రెల్లదె తిలక్ కలమున

4.
భావ కవితను సృజన చేసెను
అభ్యుదయమే ఝరిగ
మారెను
తండ్రి మరణమె కృంగ దీసెను
కొంతకాలము రచన వీడెను

5.
చివరి దశ వత్సరంబులందు
పరిణతించెను చెలగి వ్రాసెను
మధుర కవితల బాట వేసెను
బాల గంగాధర తిలకుడే!

రచన:
మహేంద్రాడ సింహాచలాచార్య
(టెక్కలి) శ్రీకాకుళం జిల్లా

## చట్టం సాహితీ లోకం

95814 19999

### సాహసమే ఊపిరిగా



నీ అడుగు ముందుకు వేయ్...
భయమే నీ వెనుక పడిపోతుంది
నువ్వు నడవడం మొదలెడితే
దారే నీకోసం మారిపోతుంది

కలలు కంటూ కూర్చోకు...
కష్టపడితేనే అవి నిజమవుతాయి
నిన్ను నువ్వు నమ్మితే
అసాధ్యం కూడా సాధ్యమవుతుంది

ఓటమి వచ్చిందంటే ఆగిపోకు...
అది గెలుపుకి ఇచ్చే పాఠం
ప్రతి పడిపోవడం ఒక పాఠమే
ప్రతి లేచే ప్రయత్నం విజయం వైపు అడుగే

సమయం వేచి ఉండదు...
నువ్వే దాన్ని పట్టుకోవాలి
ప్రతి రోజు ఒక అవకాశం
నువ్వు మార్చే నీ జీవిత కథ

ఎవరూ రారు నిన్ను నడిపించడానికి
నీకు నీవే నాయకుడు అవ్వాలి
నమ్మకం నీ ఆయుధం అయితే
గెలుపు నీ గమ్యం అవుతుంది

ముందుకు సాగు...
నీ కథను నువ్వే రాసుకో!

కే. శ్రీనివాస్ గౌడ్ P.D
MA, MSc, B.Ed, B.P.Ed, DCJ

## చట్టం సాహితీ లోకం

95814 19999

### ఓ మహిళా నీకు వందనం



మగవారి త్రాగుడు వ్యసనం
కలిగించు బాధ మహిళలకు
కట్టుకున్న మగడు త్రాగి వస్తే
ఆలికి కలుగు ఎంతో ఆవేదన

స్నేహితులతో అప్పుడప్పుడు
తాగే భర్తను భరించగలదేమో
కానీ రోజూ త్రాగే భర్తతో బార్యకు
ఎన్ని అవస్థలో చెప్పుట కష్టమే

త్రాగుడుకు బానిసైన భర్త వలన
సమాజంలో తలవంపులే బార్యకు
అమ్మలక్కల సూటిపోటి మాటలను
భరించుట ఇల్లాలికి బహు కష్టమే

త్రాగి వచ్చిన మగనికి తానే
తినిపించే ఆలి ఓపికకు వందనం
త్రాగివచ్చిన మగని తిట్లను భరించే
ఓపిక గల సతికి పాదాభివందనం

పిల్లల భవిత కోసం మహిళలు
త్రాగిన భర్తలను భరిస్తుంటారు
సంసారం వీధిన పడుతుందనే
భయంతో ఓపికతో ఉంటున్నారు

అక్కి నర్సింలు గౌడ్
విశ్రాంత ఉపాధ్యాయుడు
మల్లాపూర్ రంగారెడ్డి జిల్లా
కవి గాయకుడు

## చట్టం సాహితీ లోకం

95814 19999

### దివ్యదర్శనం దేదీప్యమానంగా...





వేయి నామాల వాడా
ఏడుకొండల వాడా
ముద్దు శ్రీనివాసుడా

కోరిన వారి కొంగు బంగారమా
అడిగిన వారి ఆనందదీపమా
తలచిన వారి అనంతరూపమా

క్యూలైన్లలో టికెట్ల కోసం పడిగాపులు పడిన
అష్టకష్టాలు పడి ఏడుకొండలు చేరిన
కోరుకున్న స్వామిని కన్నులారా చూసిన

పడిన కష్టానంతా మరిచి
తనువంతా తన్మయం చెంది
మదంతా పులకరింతలు పడి

అడిగినంతనే వరాలు ఇచ్చి
కోరినంతనే కోరికలు తీర్చి
కొంగున కొంగు బంగారం చేర్చి

భక్తుల వెన్నంటి నిలిచే దైవమా
కలియుగ వైకుంఠధామా
ఆపద మొక్కుల వాడా

నడిచి వచ్చిన వారికి తోడునీడగా
తరలి వచ్చిన వారికి తనువు తీరనంతగా
కదిలి వచ్చిన వారికి కన్నులారా

దివ్యదర్శనం దేదీప్యమానంగా...
కన్నులారా నినుగాంచితిమయ్యా...
నిను తలచి మది మైమరిచేనయ్యా....

రచన:- వేనాప
జి.ప.ఉ.పా.గుడిబండ
కోదాడ 98484 32533

---------

## చట్టం సాహితీ లోకం

95814 19999

### మదిలో జనించాలి..!



గొప్ప కార్యాలు
నూతన అభిప్రాయాలు
అభ్యుదయ భావాలు
ఆదర్శ పయనాలు
నిత్యం జనించాలి
మదిలో ఉద్భవించాలి.
మార్గదర్శకుల అనుసరించి
ప్రపంచాన్ని విశ్లేషించి
జ్ఞానాన్ని అవపోసన పట్టి
ఆధిపత్యాన్ని పక్కన పెట్టి
అసూయ వదిలిపెట్టి
మంచి కార్యాలు చేపట్టి
సాహసాలు చేస్తూ
సామరస్యంగా వ్యవహరిస్తూ
నిష్పక్షపాతం కనబరుస్తూ
ఆవేశాన్ని శాంతబరుస్తూ
నిజమైన మార్గంలో
నిజాయితీ సాక్ష్యం తో
జయించు సమస్యను
నిర్మించు ఆశయాలను.

డా. యణమనగండ్ల రాజేందర్
వికాస వేదిక కార్యదర్శి
ఇల్లందు, భద్రాద్రి కొత్తగూడెం

## చట్టం సాహితీ లోకం

95814 19999

### పలకరింపు! ఒక పులకరింపు!



రవితేజపలకరింపుఅరవిందం మేలుకొలుపు!శశి పలకరింపు
కలవభామసొగసుకనువిప్పు!

పక్షుల కిలకిలారావాల పలక రింపు!మానవాళి మేలుకొల్పు
లేతచిరుజల్లుమారుతపిలువు
ఇంద్రధనస్సు అందాలకొలువు

మనుషులకు మాత్రమే గల ఏకైక వరం! ఏ ఖర్చు లేనిది!
మానవీయ సంబంధ వారధి!
మనసువ్యాకులతకుమంత్రం!
పలకరింపులు లేని సమాజం మానవత్వంలేనిమలిననిర్జీవం

ఒక్క పలకరింపు! సదా మది పులకరింపు! పరవశమున నూతనోత్తేజశీ తొంగి చూచు!

పలకరింపు! మంచితనం! కలిసి బతికే మనిషితనానికి నిదర్శనం! నిండు వెలుగు!

నేటి అత్యంతాధునికసౌకర్యశీ మనంపోగొట్టుకున్నపలకరిపు గొప్ప వినాశన మానవాంశం!

ఒక్క చిన్న పలకరింపు!నిత్యం వందేళ్ళఆయుష్షును పెంచు!

ఎంత డబ్బుపోసిన దొరకని అమూల్యసంపదపలకరింపు!

పలకరింపు ప్రాణం నిలబెట్టు!
కదు కఠోర బాధ తొలగించు!
పలకరింపుఆలోచనరేకెత్తించు
పలకరింపు ఆశ చిగురించు!

మనసు గాయాలు మాన్పు గాట్ల వలలు మాన్పించవచ్చు!
పలకరింపుఅంతర్గతశక్తిపెంచు
నిత్య పలకరింపు!మానవ జా తి శ్రేయో ప్రగతి పులకరిశీపు!

డాక్టర్ ప్రాత రాజశేఖర్,
ప్రభుత్వ విశ్రాంత గురుకుల ఉపాధ్యాయులు,
చోడవరం.



## చట్టం సాహితీ లోకం

95814 19999

### మిత్రులారా మీకోసం




నాకు అత్యంత ఇష్టమైన
భగవద్గీత 10 వ అధ్యాయము
"విభూది యోగం" క్లుప్తంగా...
(20 నుండి 42 శ్లోకాలు)...

శ్రీ కృష్ణ భగవానుడు పలికెను :

ఓ అర్జునా...ఓ కురు శ్రేష్ఠా...
ఇప్పుడు నాయొక్క దివ్య విభూతులను
నీకు క్లుప్తంగా వివరిస్తాను శ్రద్ధగా విను.

10.20
ఓ అర్జునా...
సర్వభూతముల హృదయాంతరాళలో
జీవాత్మగా ఉన్న నన్ను నిత్యము
ధ్యానించవలెను. కారణం సర్వ ప్రాణుల
సృష్టి, స్థితి, లయ, కారకుడను నేనే
ఆది, మధ్యం, అంతం నేనే

10.21
నక్షత్రాధిపతియైన చంద్రుడను నేనే
ద్వాదశ ఆదిత్యులలో విష్ణువు నేనే
49 మంది వాయుదేవతలలో తేజం నేనే
జ్యోతిర్మయస్వరూపులలోసూర్యున్ని నేనే

10.22
వేదాలలో సామవేదం నేనే
ప్రాణులలో ప్రాణశక్తిని నేనే
దేవతలలో ఇంద్రుడను నేనే
ఇంద్రియాలలో మనస్సును నేనే

10.23
అష్టవసువులలో అగ్నిని నేనే
పర్వతాలలో మేరు పర్వతం నేనే
యక్ష రాక్షసులలో కుబేరుడను నేనే
ఏకాదశ రుద్రులలో శంకరుడను నేనే

10.24
ఓ అర్జునా...
జలాశయాలలో సాగరున్ని నేనే
సేనాపతులలో కుమారస్వామిని నేనే
దేవతల పురోహితుల్లో బృహస్పతిని నేనే

10.25
యజ్ఞాలలో జప యజ్ఞం నేనే
మహర్షులలో భృగు మహర్షిని నేనే
శబ్దాలలో ఏకాక్షరమైన 'ఓం'కారం నేనే
స్థిరమైన శిఖరాలలో హిమాలయాన్ని నేనే

10.26
దేవర్షులలో నారదుడను నేనే
సిద్దులలో కపిల మునిని నేనే
గంధర్వులలో చిత్రరథుడను నేనే
సమస్త వృక్షాల్లో రావిచెట్టును నేనే

10.27
మనుష్యులలో ప్రభువును నేనే
అశ్వములలో ఉచ్ఛైఃశ్రవమును నేనే
భద్రగజములలో ఐరావతమును నేనే

10.28
సర్పాలలో వాసుకి నేనే
ఆయుధాలలో వజ్రాయుధాన్ని నేనే
పాడిఆవులలో కామధేనువును నేనే
సంతానోత్పత్తికి కామదేవుడను నేనే

10.29
నాగులలో ఆదిశేషుడను నేనే
పితృదేవతల్లో అర్యముడను నేనే
జలదేవతలలో వరుణదేవుడను నేనే
ధర్మశాసకులలో యమధర్మరాజును నేనే

10.30
లెక్కించలేని కాలాన్ని నేనే
దైత్యులలో ప్రహ్లాదుడను నేనే
పక్షుల్లో పక్షిరాజైన గరుత్మంతున్ని నేనే
మృగాలలో మృగరాజైన సింహాన్ని నేనే

సేకరణ:
పోలయ్య కవి కూకట్లపల్లి
అత్తాపూర్....హైదరాబాద్




## చట్టం సాహితీ లోకం

95814 19999

### సమ్మర్ గుండెలు:

మండే ఎండలు...
ప్రత్యామ్నాయా..
మానవ ప్రయత్నాలు....
భానుడు "రాత్రే కిరణాలను"
సిద్ధపర్చుకున్నాడు
నక్షత్రాలను ఉదయం
కనిపించొద్దన్నాడు...
పొద్దుపొద్దున
భగభగ లేచాడు
ఆకాశం తలుపులు
తెరిచాడు
చెరువుగట్లను
నీటి చేపలను
పంట పొలాలను
పొద్దుపొద్దున్నే
పలకరిస్తూ
ఓర్చుకోమన్నాడు...
ప్రాణకోటిని
మీ ఆవసల్లోనే
ఉండలంటూ "
హుకుం" జారీ చేశాడు
మానవులను
గృహంబ్బులో
వుండమంటూనే...
భగభగ
మండిపోయాడు...
క్షణాలలో నేలకు
దిగిపోయాడు...
పిలవని అతిథిలా
భానుడు సొరబడ్డాడు...
నల్లదార్లు(తారురోడ్లు) బ్రతిమాలాడాయి
అడవి చెట్లు
భరించసాగాయి...
"కొంత తగ్గమని "
మనుషులు గగ్గోలు పెట్టుకున్నారు....
నీటి ట్యాంకిలకు
క్వార్టర్లంత గిరాకి
గుంజుకున్నారు...
"తగ్గేదేలే"
"మీరంటే నాకు
లవ్వువన్నాడు...
సన్ను( భానుడు)....!
మీరిచ్చే జ్యూస్ నాకొద్దులే... మీకు వర్షాల కోసమే...
హద్దులు దాటుతున్నానాడు..
మీరెన్ని లేఖలు వేసినా?
నా మొఖం చూడలేరు
మీ ముఖం నేను చూడలేను
మీరు ఇంట్లో
దాక్కున్నారుకదా!
నేను ఆకాశము నుండి చూస్తున్నాను...
అంటూనే
భగభగ మండిపోతూ....
"మీ గుండెలు జరభద్రమన్నాడు..."!
"ఎండ మనసుల"
చర్చలు
విఫలమాయ్యాయి...
కాబోలు,...
భానుడిప్పుడు చల్లబడ్డాడంటే
"రేపు మండి పోతాడంటూ.....
నరులు
తాటి చెట్ల ఆకులకు ఆర్జీ పెట్టుకున్నారు...
ఈత చాపల కోసం
"గూగుల్ తల్లికి గుబులు "
లేపారు...
జమ్ము గడ్డికి సొంత గది( వాట్సాప్ )
సమాచారాలు
పంపుకున్నారు..
విద్యుత్ తీగలను ఆసొంతం
పైకి లేపి "గడ్డిమోపులను"
కాసుకున్నారు...
"ఫైరింజండ్లనీలబండ్లు"
సిద్ధం చేసుకున్నారు...
చెట్ల నీడలను...
సొంత అవసరాల కోసం
ఉత్తుత్తిగా పొగిడారు...
చెట్లను కోట్లగా
నాటాలంటూ
ఉత్తి ప్రమాణాలు
చేసుకుంటూ....
భానుడు మండితే
మనకు కుండలు లేవా?
అంటూ...
మట్టి కుండలకు
పొట్టి సందేశాలు (ఎంఎం)లు
పంపుకున్నారు....
ఇంటికొచ్చిన
మట్టి కుండలకు
"ముతక బస్తా కిరీటాలల్లి"
ఏసీలు మీకు
సరిపడవంటూ..
కుండబ్రద్దలు కొడుతూ
" చలివేంద్రాల "
దగ్గర
"బాటసార్లదాహం"
తీర్చినట్లు వీర
ఫోజుఫోటోలిచ్చుకున్నారు
శీతల పానీయాలకు...
స్వాగతం పలుకుతూ..
పండ్ల రసాల తయారీకి
ఎన్నెన్నో "ప్లే స్టోర్లకేళ్లారు "
"ఈ వేసంగి ఉద్దండులు "
అంతటితో ఆగిపోక..
పాల పెరుగులతో
పొత్తుకు తెగబడ్డారు...
ఆవు ఇప్పుడు "మా అమ్మ"
ఆవు గేదెలే...
మా ఆరోగ్యాల కారణం అన్నారు...
మా పాడి గేదె
ఎకరం భూమితో సమానం
అంటూ...
కుళ్ళిన కూరగాయలు
"పశువుల మొఖాన "పోశారు....
మానవ కడుపులు
చల్లబర్చుకున్నారు...
"భానున్నే "ఓడించారు
సమ్మర్ ముగిసింది..
మబ్బులు కమ్మాయి...
వానలు కురిశాయి...
పంటలు పండాయి...
పొట్టలు నిండాయి...
భానుడి ప్రతాపం
మానవుడి" అభివృద్ధి కోసం"
అందుకే మండుతున్నాడు
సమ్మర్లో "మీగుండెలు జాగ్రత్త...!
మీ పిల్లలు జాగ్రత్త...!
"తగిన జాగ్రత్తలు తీసుకోండి".



డాక్టర్. కందులసుధాకర్
సేవ రత్న ఖమ్మం జిల్లా
9390708322.



